తాజ్‌మహల్ నిర్మాణంలో తెలంగాణ రాళ్లు

అపురూప నిర్మాణంలో అరుదైన రాళ్లు

- తాజ్‌మహల్ నిర్మాణంలో తెలంగాణలోని దేవరకొండ, మహబూబ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో లభ్యమయ్యే పలు రాళ్లను వినియోగించినట్టు కాలిఫోర్నియాలోని జెమోలాజికల్ లైబ్రరీ అండ్ రీసెర్చ్ సెంటర్ రిటైర్డ్ లైబ్రేరియన్ డిర్లామ్, రీసెర్చ్ లైబ్రేరియన్ రోజర్స్ సంస్థ డైరెక్టర్ వెల్డన్ తాజ్‌మహల్ నిర్మాణంపై అయిదు సంవత్సరాల పాటు చేపట్టిన అధ్యయనంలో వెల్లడైంది.
- 'తాజ్‌మహల్ ప్రతి నిర్మాణంలోనూ కొత్తదనాన్ని తీసుకొచ్చేందుకు మొఘల్ వంశీయులు తెలంగాణ రాళ్ల (నాణ్యమైన క్రిస్టల్ క్వార్ట్జ్)తో పాటు వివిధ దేశాల్లోని వజ్రాలు, వైఢూర్యాలు, రత్నాలు, ముత్యాలు, స్ఫటికాలను కూడా మొఘల్ వంశీయులు వాడినట్టు వీరి అధ్యయనంలో తేలింది.

తెలంగాణ రాళ్ల ప్రత్యేకత

- 'తెలంగాణలోని దేవరకొండ, మహబూబ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో కనిపించే పలుగు రాళ్లు కొన్ని క్రిస్టల్ (ఓ రకమైన స్ఫటికం) లక్షణాలు కలిగి ఉంటాయి. వాటిని క్రిస్టల్‌క్వార్ట్జ్‌గా పేర్కొంటారు.
- 'విలువైన స్ఫటికంగా పరిగణించే వీటిని కూడా నగల నగిషీల్లో వినియోగిస్తారు. వీటినే తాజ్‌మహల్ నిర్మాణానికి వినియోగించారు.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌జీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్

తొలిసారి సిల్వర్ నోటీసును జారీచేసిన ఇంటర్‌పోల్

- నేరస్థులు విదేశాల్లో అక్రమంగా కూడబెట్టిన ఆస్తుల వివరాల గుట్టువిప్పేందుకు వీలుగా రూపొందించిన సిల్వర్ నోటీసును ఇంటర్ పోల్ (ఇంటర్నేషనల్ పోలీస్ కో ఆపరేషన్ ఆర్గనైజేషన్) తొలిసారి జారీ చేసింది.

ఎందుకు జారీ చేసింది..?

- ఓ సీనియర్ మాఫియా ముఠా సభ్యుడికి చెందిన ఆస్తుల వివరాలను కనుగొనాలంటూ ఇటలీ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు ఈ నోటీసును జారీ చేసింది. ఆ వ్యక్తి ఎవరనేది సభ్య దేశాలకు మాత్రమే తెలుస్తుందని స్పష్టం చేసింది. ఈ ఏడాది నవంబర్ వరకు ఈ నోటీసు అమల్లో ఉంటుందని ఇంటర్ పోల్ వివరించింది.
- అక్రమాలు, అవినీతి, డ్రగ్స్ రవాణా, పర్యావరణ సంబంధ నేరాలు ఇతర తీవ్ర అభియోగాలు ఎదుర్కొంటున్న వారికి సంబంధించి ఆస్తులను గుర్తించేందుకు ఇంటర్ పోల్ సిల్వర్ నోటీస్‌ను జారీ చేస్తుంది.

ఈ సిల్వర్ నోటీసుతో భారత్‌కు మేలు జరగనుందా..?

- ప్రస్తుతం, ఇతర దేశాల్లో ఉంటున్న భారత్‌కు చెందిన కనీసం 10 మంది నేరగాళ్లు ఎంత మొత్తం నల్లధనాన్ని ఇతర దేశాలకు తరలించారనే దానిపై కచ్చితమైన సమాచారమేదీ లేదు. ఇప్పుడీ ఈ సిల్వర్ నోటీసు పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్ల నుంచి నల్లధనాన్ని వెనక్కి తెప్పించేందుకు సిల్వర్ నోటీసు ఎంతగానో ఉపయోగపడుతుంది.

పైలట్ ప్రాజెక్టు: నేరస్థుల అక్రమ ఆస్తుల వివరాలకు సంబంధించి సిల్వర్ నోటీసు కోడ్‌తో ఇంటర్‌పోల్ పైలట్ ప్రాజెక్టును చేపట్టింది. మోసం, అవినీతి, డ్రగ్స్ అక్రమ రవాణా, ఇతర తీవ్ర నేరాలతో సంబంధమున్న వ్యక్తుల కీలక సమాచారాన్ని గుర్తించి, ఆయా దేశాలకు అందిస్తుంది. ఈ పైలట్ ప్రాజెక్టులో భారత్ కూడా భాగమే.

- దర్యాప్తు సంస్థలకు అంతర్జాతీయ సహకారాన్ని సులభతరం చేసేందుకు వీలుగా కేంద్ర దర్యాప్తు సంస్థ (CBI) 'భారత్‌పోల్' పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది.

ఇంటర్‌పోల్(INTERPOL) గురించి:

- నేర సంబంధిత అంశాల్లో ప్రపంచ దేశాలకు వారధిగా ఉన్న అంతర్జాతీయ పోలీస్ సహకార సంస్థగా 1923 లో ఏర్పాటైంది.

ప్రస్తుత సభ్య దేశాలు: 196(భారత్ కూడా సభ్య దేశమే)

ప్రధాన కార్యాలయం: ఫ్రాన్సులోని లియోన్ నగరం

- విదేశాలకు పారిపోయిన నేరస్థులు, ఆర్థిక నేరగాళ్లకు సంబంధించి కీలక సమాచారం కోసం ఆయా దేశాల నుంచి వచ్చే విజ్ఞప్తుల మేరకు కొన్ని నోటీసులను జారీ చేస్తుంది.

రెడ్ నోటీసు: పరారై మరో దేశంలో దాక్కున్న నేరగాడిని పట్టుకునేందుకు లేదా గుర్తించేందుకు సభ్యదేశం విజ్ఞప్తి మేరకు జారీ చేస్తుంది.

యెల్లో నోటీసు: కనిపించకుండా పోయిన వారిని, ముఖ్యంగా చిన్నారులను వెతికి పట్టుకునేందుకు జారీ చేస్తుంది.

బ్లూ నోటీసు: ఓ నేర ఘటన దర్యాప్తులో భాగంగా ఓ వ్యక్తిని లేదా ప్రాంతాన్ని గుర్తించేందుకు జారీ చేస్తుంది.

గ్రీన్ నోటీసు: ప్రజల భద్రతకు ప్రమాదకరంగా మారిన వ్యక్తి, అతడి నేర కార్యకలాపాల పై జారీ చేస్తుంది.

బ్లాక్ నోటీసు: గుర్తు తెలియని మృతదేహాలకు సంబంధించిన సమాచారం కోసం జారీ చేస్తుంది.

ఆరెంజ్ నోటీసు: ఒక ఘటన, వ్యక్తి లేదా వస్తువు, ప్రక్రియ కారణంగా ప్రజల భద్రతకు ప్రమాదమని భావించినప్పుడు.

పర్పుల్ నోటీసు: ఆయుధాలు, లక్ష్యాలు, రహస్య విధానాలకు సంబంధించిన సమాచారం కోసం జారీ చేస్తుంది.

- ఐరాస సర్వప్రతినిధి సభ ప్రత్యేక నోటీసు: వీటితోపాటు ఐరాస సర్వప్రతినిధి సభ వివిధ వ్యక్తులు, సంస్థలు లక్ష్యంగా విధించే ఆంక్షలకు సంబంధించిన ప్రత్యేక నోటీసులను సైతం ఇంటర్‌పోల్ జారీ చేస్తుంది.

ఎంపొహెర్ బిజ్ - సప్నో కి ఉడాన్ ఇనిషియేటివ్

- నీతిఆయోగ్‌కు చెందిన ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్లాట్‌ఫారం (WEP), అవార్డ్ టు రివార్డ్ (ATR) ప్రోగ్రామ్ కింద 24/7 పాటు అందుబాటులో ఉండే రిటైల్ స్టోర్స్ సంస్థ న్యూ షాప్ భాగస్వామ్యంతో ఎంపొహెర్ బిజ్-సప్నో కి ఉడాన్ (Empow HER Biz – Sapno Ki Udaan)ను ప్రారంభించింది.

ఎంపొహెర్ బిజ్-సప్నోకి ఉడాన్ ఇనిషియేటివ్ గురించి:

- 'ద్వైత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు రిటైల్ మేనేజ్‌మెంట్, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక, వ్యాపార అభివృద్ధికి సంబంధించి సమగ్ర శిక్షణను, సలహాలను ఇవ్వడం జరుగుతుంది.
- ఈ చొరవ కింద 18-35 సంవత్సరాల వయస్సు గల యాభై మంది నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడతారు. వీరిలో మొదటి ఇరవై మందికి కొత్త షాప్ ఫ్రాంచైజీ రుసుముపై 100% మినహాయింపు ఉంటుంది.
- 'మహిళా పారిశ్రామికవేత్తలు రిటైల్ వ్యాపారాలను సొంతంగా నిర్వహించుకునేందుకు మద్దతునిస్తారు.
- ఢిల్లీ NCR, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోని మహిళల కోసం ఈ కార్యక్రమం ప్రారంభించారు.

కరెంట్ అఫైర్స్

న్యూయార్క్ టైమ్స్ ట్రావెల్ లిస్ట్

- న్యూయార్క్ టైమ్స్ విడుదల చేసిన న్యూయార్క్ టైమ్స్ ట్రావెల్ లిస్ట్ 2025లో మొత్తం 52 ప్రదేశాలు ఉండగా, భారతదేశంలోని అసోం రాష్ట్రం 4వ స్థానంలో నిలిచింది.

- **అసోంలో సందర్శించదగిన ప్రదేశాలు :** అహోం రాజవంశానికి చెందిన 700 సంవత్సరాల పురాతన శ్మశానవాటిక చరైడియో మొయిడామ్స్ యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉంది. వాటిని 'పిరమిడ్స్ ఆఫ్ అసోం' అని కూడా పిలుస్తారు.
- 51 శక్తి పీఠాల్లో ఒకటైన కామాఖ్య ఆలయం ప్రసిద్ధి చెందింది. గువాహతిలో ఉన్న ఈ ఆలయంలో అమ్మవారి విగ్రహానికి బదులుగా యోని (స్త్రీ జననేంద్రియ) ఆకారంలో ఉన్న సహజ రాయిని పూజిస్తారు.
- ఒక కొమ్ము ఖడ్గమృగాలకు నిలయమైన కజిరంగా నేషనల్ పార్క్‌ను, ప్రపంచ ప్రఖ్యాత తేయాకు తోటలను సందర్శించాల్సిందే. ఇక్కడి టీ అరుదైన రుచిని కలిగి ఉంటుంది.
- సందర్శించాల్సిన 52 ప్రదేశాల్లో కొన్ని: జేన్ ఆస్టెన్ (ఇంగ్లండ్, గాలాపాగోస్ దీవులు (ఈక్వెడార్), న్యూయార్క్ సిటీ మ్యూజియం, అసోం (భారతదేశం), వైట్ లోటస్ (థాయిలాండ్, గ్రీన్‌లాండ్ ఐస్క్-ఎన్-ప్రోవెన్స్ (ఫ్రాన్స్), సన్ వ్యాలీ, ఇడాహో (అమెరికా), లుంబిని (నేపాల్), సిడ్నీ (ఆస్ట్రేలియా)

ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డుల ప్రదానం

- 18వ ప్రవాసీ భారతీయ దివస్(పీబీడీ) సదస్సు ముగింపు సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 27 మందికి జనవరి, 10న ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డులను ప్రదానం చేశారు.
- **అవార్డు గ్రహీతలు:** ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షులు క్రిస్టీన్ కార్లా కంగాలూ (పబ్లిక్ అఫైర్స్ కేటగిరీ), అజయ్ రాణే (ఆస్ట్రేలియా, కమ్యూనిటీ సర్వీస్), మరియా లేనా జోస్ ఫెర్నాండెజ్ (ఆస్ట్రియా, విద్య), స్వామి సంయుక్తానంద (ఫిజీ, కమ్యూనిటీ సర్వీస్), సరస్వతి విద్యానికేతన్ (గయానా, కమ్యూనిటీ సర్వీస్), లేఖ్ రాజ్ జునేజా (జపాన్, సైన్స్ అండ్ టెక్నాలజీ), ప్రేమ్ కుమార్ (కిర్గిజ్ రిపబ్లిక్, మెడికల్ సైన్స్), సౌక్తవీ చౌదరి (లావోస్, బిజినెస్), బారోనెస్ ఉషా కుమారి పరాషర్ (బ్రిటన్, రాజకీయ రంగం), డాక్టర్ షర్మిలా ఫోర్డ్ (అమెరికా, సమాజ సేవ), డాక్టర్ సయ్యద్ అన్వర్ ఖుర్షీద్ (సౌదీ అరేబియా, వైద్య రంగం)

- ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డు, విదేశాల్లో ఉన్న భారతీయులకు ప్రదానం చేసే అత్యున్నత అవార్డు.
- భారత ఉపరాష్ట్రపతి చైర్మన్‌గా, విదేశీ వ్యవహారాల మంత్రి వైస్‌చైర్మన్‌గా ఉన్న కమిటీ ఈ అవార్డు గ్రహీతలను ఎంపిక చేస్తుంది.

అత్యంత వేడి సంవత్సరంగా 2024

- భారతదేశంలో 1901 నుంచి నమోదవుతున్న ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే 2024 అత్యంత వేడి సంవత్సరంగా నిలిచిందని, 123 ఏళ్ల ఉష్ణోగ్రతల సగటు కంటే 2024లో 0.90 డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోదైందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడించింది. ఇప్పటి వరకు అత్యధిక వేడి సంవత్సరంగా ఉన్న 2016 రికార్డును 2024 దాటింది.
- ఇటీవల బాకులో జరిగిన యునైటెడ్ నేషనల్ క్లైమేట్ కాన్ఫరెన్స్ (COP29) సదస్సు సందర్భంగా ప్రపంచ వాతావరణ సంస్థ (WMO) విడుదల చేసిన స్టేట్ ఆఫ్ ద క్లైమేట్ 2024 రిపోర్ట్ 2024 లో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడైంది.
- యూరోపియన్ వాతావరణ సంస్థ కొపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ (C3S) కూడా 2024ను గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైన సంవత్సరంగా పేర్కొంది. అంతర్జాతీయ వాతావరణాన్ని



నమోదు చేయడం 1850లో ప్రారంభమైందని, అప్పటి నుంచి అత్యంత ఎక్కువ వేడి వాతావరణం గతేడాదే నమోదైనట్టు తెలిపింది.

- పారిశ్రామిక యుగం ముందున్న ఉష్ణోగ్రతల సగటు కంటే 1.5 డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోదైన తొలిఏడాదిగా నిలిచిందని తెలిపింది.
- వరల్డ్ వెదర్ అట్రిబ్యూషన్, క్లైమేట్ సెంట్రల్ సంస్థల శాస్త్రవేత్తల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 2024లో సగటున 41 రోజులు అదనంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ప్రస్తుతం ప్రపంచ సగటు ఉష్ణోగ్రత

- ప్రస్తుతం ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 15.10 డిగ్రీల సెల్సియస్‌గా ఉంది. ఇది 1991-2020 నాటి కాలం కంటే 0.72 డిగ్రీల ఉష్ణోగ్రత ఎక్కువ. అలాగే 2023 సగటు నాటి స్థాయి కన్నా 0.12 డిగ్రీల సెల్సియస్ ఎక్కువ.
- ప్రీ ఇండస్ట్రియల్ లెవెల్ (1850-1900) కాలం నాటి స్థాయి కన్నా 1.60 డిగ్రీల సెల్సియస్ ఎక్కువ.
- 2024లో ఉష్ణోగ్రతలు మొదటిసారి ప్రీ ఇండస్ట్రియల్ లెవెల్ (1850-1900) కాలం నాటి స్థాయి కంటే 1.5 డిగ్రీల సెల్సియస్ దాటిపోయాయి.

విద్య, ఉద్యోగ సమాచారం

సీఎస్ఈ-2025

సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీఎస్ఈ), ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) ఎగ్జామినేషన్ -2025 నోటిఫికేషన్ విడుదలైంది.

సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-2025

- **ఖాళీల సంఖ్య:** 979
- **అర్హతలు:** డిగ్రీ ఉత్తీర్ణత

ఇండియన్ ఫారెస్ట్ ఎగ్జామినేషన్-2025

- **ఖాళీల సంఖ్య:** 150
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 11
- **వెబ్‌సైట్:** https://upsc.gov.in

డిప్యూటీ మేనేజర్లు...

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 60
- **పోస్టులు:** డిప్యూటీ మేనేజర్ (టెక్నికల్)
- **అర్హతలు:** గేట్-2024 స్కోర్ (సివిల్ ఇంజినీరింగ్) ఆధారంగా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 24
- **వెబ్‌సైట్:** www.nhai.gov.in

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో...

పుణెలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 169
- **పోస్టులు:** టెన్యూర్ బేస్డ్ (డేంజర్ బిల్డింగ్ వర్కర్)
- **అర్హతలు:** పదోతరగతితో పాటు ఐటీఐ సర్టిఫికెట్
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 7
- **వెబ్‌సైట్:** https://munitionsindia.in/career

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- **గ్రూప్స్ ప్రత్యేకం:** కరెంట్ అఫైర్స్, జంతు శాస్త్రం కోసం పైక్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

25 రోజులు తాత్కాలిక రాష్ట్రపతిగా ఎవరు వ్యవహరించారు?

1. **ప్రవేశికలో ప్రస్తావించిన సౌభ్రాతృత్వం అనే ఆదర్శాన్ని పెంపొందించే అంశాలు?**
ఎ. ఏక పౌరసత్వం
బి. కేంద్రీకృత సమాఖ్య
సి. ప్రాథమిక హక్కులు
డి. ప్రాథమిక విధులు
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

2. **దేశంలో రాష్ట్రాల ఏర్పాటు పద్ధతి సమాఖ్య విరుద్ధం అనే విమర్శకు కారణం?**
1) కేంద్ర అధికారాలు ఏకపక్షం
2) రాష్ట్రాల అభిప్రాయానికి విలువ లేకపోవడం
3) సాధారణ మెజారిటీని ఆపాదించడం
4) పైవన్నీ

3. **ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?**
1) పని హక్కు 2) ఆశ్రయపు హక్కు
3) విద్యాహక్కు
4) ప్రభుత్వ సహాయపు హక్కు

4. **భారత రాజ్యాంగంలోని లక్ష్యాల సాధనకు తోడ్పడినవి?**
1) ప్రాథమిక హక్కులు
2) నిర్దేశిక నియమాలు
3) ప్రాథమిక విధులు 4) ఏదీకాదు

5. **పార్లమెంటు సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికుంది?**
1) సభాధ్యక్షుడు 2) రాష్ట్రపతి
3) కేంద్ర ఎన్నికల సంఘం
4) సుప్రీంకోర్టు

6. **ఏ ప్రకరణ కేంద్ర మంత్రి మండలి లిఖిత పూర్వక సలహా లేకుండా అత్యవసర పరిస్థితిని విధించరాదని పేర్కొంటుంది?**
1) 352 2) 352(1)
3) 352(2) 4) 352(3)

7. **భారత రాజ్యాంగంలో న్యాయ సమీక్ష అధికారానికి ఆధారం?**
1) ప్రకరణ 13 2) ప్రకరణ 32
3) ప్రకరణ 131 4) పైవన్నీ

8. **కేంద్ర ప్రభుత్వం విధించి, వసూలు చేసి, రాష్ట్రాలకు ఇచ్చే పన్ను ఏది?**
1) రైలు చార్జీలపై విధించే పన్ను
2) ఆదాయ పన్ను
3) స్టాంప్ పన్ను
4) ఎగుమతి, దిగుమతి సుంకాలు

9. **సమాఖ్య ముఖ్య లక్షణం?**
1) అధికార పృథక్కరణ
2) అధికార విభజన
3) అధికార బదలాయింపు
4) పైవన్నీ

10. **కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు దేనిపై ఆధారపడతాయి?**
ఎ. రాజ్యాంగ ప్రకరణలు
బి. సంప్రదాయాలు, వాడుకలు
సి. న్యాయస్థానాల వ్యాఖ్యానాలు
డి. సంప్రదింపు, చర్యలు
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) సి, డి 4) ఎ, సి, డి

11. **కింది వాటిలో సరిగా జతపరచనిది?**
1) అడవులు- ఉమ్మడి జాబితా
2) క్రీడలు- రాష్ట్ర జాబితా
3) ప్రజారోగ్యం- రాష్ట్ర జాబితా
4) లాటరీలు- ఉమ్మడి జాబితా

12. **రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఎక్కువ అధికారాలు ఏ విధంగా కల్పించవచ్చు?**
1) రాష్ట్ర శాసన సభ చట్టం ద్వారా
2) పార్లమెంట్ చట్టం ద్వారా
3) రాజ్యాంగ సవరణ ద్వారా
4) గవర్నర్ ఆదేశం ద్వారా

13. **ఆర్థిక కమిషన్‌ను ఏ అధికరణ ప్రకారం ఏర్పాటు చేస్తారు?**
1) ఆర్టికల్ 245 2) ఆర్టికల్ 270
3) ఆర్టికల్ 280 4) ఆర్టికల్ 219

14. **రాజకీయ పార్టీల మ్యానిఫెస్టో రాజ్యాంగంలోని ఏ అంశంతో సంబంధం ఉంది?**
1) ప్రాథమిక హక్కులు
2) ఆదేశిక నియమాలు
3) ప్రాథమిక విధులు 4) పైవన్నీ

15. **ఏ రాజ్యాంగ సవరణ ప్రకారం 2020 వరకు రిజర్వేషన్లు పొడిగించారు?**
1) 77 2) 98 3) 95 4) 84

16. **ప్రాథమిక హక్కులు రాజ్యాంగానికి ఆత్మ, అంతరంగం వంటివని ఎవరు వ్యాఖ్యానించారు?**
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) అంబేద్కర్
3) మహాత్మా గాంధీ
4) వల్లభాయ్ పటేల్

17. **భారత రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాల వివరణ ఎక్కడ ఉంది?**
1) 4వ భాగం, ఆర్టికల్స్ 36 నుంచి 51 వరకు
2) 4(ఎ) భాగం, ఆర్టికల్స్ 36 నుంచి 51 వరకు
3) 5వ భాగం, ఆర్టికల్స్ 37 నుంచి 50 వరకు
4) 4(ఎ) భాగం, ఆర్టికల్స్ 38 నుంచి 52 వరకు

18. **భారత రాజ్యాంగంలో ప్రాథమిక విధులను ఎక్కడ పేర్కొన్నారు?**
1) IV భాగం, ఆర్టికల్ 51
2) IV(ఎ) భాగం, ఆర్టికల్ 51(ఎ)
3) IV(బి) భాగం, ఆర్టికల్ 51(బి)
4) V(ఎ) భాగం, ఆర్టికల్ 51(ఎ)

19. **రాష్ట్రపతి పదవి ఎన్నిక విధానం ఎలా ఉంటుంది?**
1) నైష్పత్తిక ప్రాతినిధ్య బహుళ ఓటు బదిలీ విధానం ద్వారా రహస్య ఓటింగ్
2) నైష్పత్తిక ప్రాతినిధ్య బహుళ ఓటు బదిలీ విధానం ద్వారా బహిరంగ ఓటింగ్
3) నైష్పత్తిక ప్రాతినిధ్య ఏక ఓటు బదిలీ విధానం ద్వారా రహస్య ఓటింగ్
4) నైష్పత్తిక ప్రాతినిధ్య ఏక ఓటు బదిలీ విధానం ద్వారా బహిరంగ ఓటింగ్

20. **పార్లమెంటులోని ఉభయ సభలు ఆమోదించి పంపిన బిల్లులకు రాష్ట్రపతి తన ఆమోదముద్ర వేయకుండా పునఃపరిశీలనకు పంపకుండా తన వద్దే బిల్లులను ఉంచుకోవడాన్ని ఏమంటారు?**
1) రిజర్వ్ వీటో 2) రెస్పెక్టివ్ వీటో
3) పాకెట్ వీటో 4) డిడక్షన్ వీటో

21. **ఆర్టికల్ 352 ప్రకారం రాష్ట్రపతి విధించిన 'జాతీయ అత్యవసర పరిస్థితిని పార్లమెంట్ ఆమోదంతో 6 నెలలకోసారి చొప్పున గరిష్ఠంగా ఎంతకాలం కొనసాగించవచ్చు?**
1) 2 సంవత్సరాలు
2) 3 సంవత్సరాలు
3) 4 సంవత్సరాలు
4) ఎంతకాలమైనా

22. **రాష్ట్రపతి జ్ఞానీ జైల్‌సింగ్ అనారోగ్యానికి గురవడంతో 25 రోజుల పాటు తాత్కాలిక రాష్ట్రపతిగా ఎవరు వ్యవహరించారు?**
1) బసప్ప దానప్ప జెట్టి
2) జస్టిస్ మహ్మద్ హిదయతుల్లా
3) వరాహగిరి వెంకటగిరి
4) ఆర్ వెంకట్రామన్

23. **ప్రశ్నోత్తరాల సమయానికి సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి?**
1) చట్టసభ సమావేశాలు జరిగే సమయంలో మొదటి గంట సమయాన్ని ప్రశ్నోత్తరాల సమయంగా పాటిస్తారు
2) దీనిలో ప్రశ్నలు అడగాలంటే 10 రోజులు ముందుగా సభాపతికి నోటీస్ ఇవ్వాలి
3) దీనిలో ప్రశ్నలు నక్షత్ర మార్కుగలవి, నక్షత్ర మార్కులేనివి అని రెండు రకాలు
4) ప్రశ్నలు లోక్‌సభలో మాత్రమే అడిగే వీలున్నది

24. **కింది ఏ అంశాన్ని రాజ్యసభ ఆమోదించక పోయినప్పటికీ అది అమల్లోకి వస్తుంది?**
1) ఆర్టికల్ 112- కేంద్ర వార్షిక బడ్జెట్
2) ఆర్టికల్ 352- జాతీయ అత్యవసర పరిస్థితి
3) ఆర్టికల్ 356- రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన
4) ఆర్టికల్ 360- ఆర్థిక అత్యవసర పరిస్థితి

25. **లోక్‌సభ స్పీకర్ అధికారాలు, విధులకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి?**
1) రాష్ట్రపతి రాజీనామా ప్రకటనను అధికారికంగా వెల్లడిస్తారు
2) లోక్‌సభ సమావేశాలకు సమన్స్ (ప్రారంభం) జారీ చేస్తారు
3) పార్లమెంటుకు, రాష్ట్రపతికి మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తారు
4) లోక్‌సభ సభ్యులు ఏయే స్థానాల్లో ఆసీనులు కావాలనేది స్పీకర్ నిర్ణయిస్తారు

26. **సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తమ రాజీనామా ఎవరికి సమర్పించాలి?**
1) ప్రధాన న్యాయమూర్తి
2) రాష్ట్రపతి
3) అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా
4) కేంద్ర మంత్రి మండలి

27. **గ్రామ పంచాయతీ జనాభా, వార్డుల సంఖ్యను జతపర్చండి?**
ఎ. 5001-10,000 వరకు 1. 11
బి. 1501-3000 వరకు 2. 15
సి. 10001-15,000 3. 19-21
డి. 15,000 పైన 4. 17
1) ఎ-2, బి-1, సి-4, డి-3
2) ఎ-2, బి-1, సి-3, డి-4
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-2, బి-4, సి-1, డి-3

28. **అశోక్ మెహతా సిఫారసుల్లో అత్యంత కీలకమైన అంచెను గుర్తించండి?**
1) మండల పరిషత్
2) జిల్లా పరిషత్
3) గ్రామ పంచాయతీ
4) పంచాయతీ సమితి

29. **జిల్లా కలెక్టర్ పదవికి సంబంధించి కింది వాటిలో సరికానిదాన్ని గుర్తించండి?**
1) 1772, మే 11న ఏర్పాటయ్యింది
2) ఈ పదవిని కారన్ వాలీస్ కాలంలో సృష్టించారు
3) ఈ పదవిని వారన్ హేస్టింగ్స్ కాలంలో సృష్టించారు
4) భూమి శిస్తును వసూలు చేయడమే లక్ష్యంగా ఈ పదవిని సృష్టించారు

పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

31. **నగర పాలక సంస్థలకు కళ్లు, చెవులు, చేతులుగా వేటిని పేర్కొంటారు?**
1) కౌన్సిలర్లు 2) స్థాయీ సంఘాలు
3) ఉద్యోగులు 4) సభ్యులు

32. **కమిటీలు, అధ్యక్షులకు సంబంధించి సరికానిది?**
1) పంచాయతీరాజ్ ఆడిట్, అకౌంట్లు - ఆర్‌కే ఖన్నా
2) పంచాయతీరాజ్ శిక్షణ కేంద్రాలు - రామచంద్రన్
3) పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి - టీకే మీనన్
4) పంచాయతీరాజ్ సంస్థల్లో సామాజిక అభివృద్ధి కార్యక్రమం - రామనాథన్

33. **విపత్తు నిర్వహణపై అంతర్జాతీయంగా ఆన్‌లైన్ కోర్సు నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయం?**
1) వాల్డెన్ యూనివర్సిటీ
2) మద్రాస్ యూనివర్సిటీ
3) గ్రాండ్ కన్యాన్ యూనివర్సిటీ
4) పైవన్నీ

34. **విపత్తు నిర్వహణ సర్టిఫికెట్ కోర్సును కింది వాటిలో ఏది నిర్వహిస్తుంది?**
1) ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం
2) బీఆర్ అంబేద్కర్ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం
3) నలంద జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం
4) వర్ధమాన్ వీర్ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం

35. **విపత్తు నిర్వహణపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించేది?**
1) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్
2) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్
3) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్
4) నేషనల్ పోలీస్ అకాడమీ

36. **విపత్తుల ప్రభావాన్ని దేని ద్వారా అధికంగా తగ్గించవచ్చు?**
1) మెరుగై ప్రణాళిక ద్వారా
2) మెరుగైన సంసిద్ధతా అవగాహన ద్వారా
3) మెరుగైన నివారణ చర్యల ద్వారా
4) పై అన్నింటి ద్వారా

37. **ఏ రాష్ట్రంలో తీవ్ర హిమ ప్రవాహాలు సంభవిస్తాయి?**
1) జమ్మూ కశ్మీర్ 2. హిమాచల్‌ప్రదేశ్
3) ఉత్తరాఖండ్ 4) పైవన్నీ

38. **అంతర్జాతీయ విపత్తుల ప్రతిస్పందనకు దేన్ని ఐక్యరాజ్యసమితి జవాబుదారీ చేసింది?**
1) ఐక్యరాజ్యసమితి 2) యునెస్కో
3) నానాజాతి సమితి
4) ఐక్యరాజ్యసమితి విపత్తు నిర్వహణ టీం

39. **విపత్తులను రకరకాలుగా వర్గీకరించడానికి ఆధారం?**
1) అవి కలిగించిన ప్రాణ నష్టం
2) అవి కలిగించిన ఆస్తి నష్టం
3) దాని వేగం
4) దాని గత చరిత్ర

30. **కింది వాటిని జతపర్చండి?**

ఎ. మద్రాస్ మున్సిపల్ కార్పొరేషన్	1. 1720
బి. మేయర్ కోర్టుల స్థాపన	2. 1687
సి. బొంబాయి, కలకత్తాలో మున్సిపల్ కార్పొరేషన్లు	3. 1870
డి. లార్డ్ మేయో ఆర్థిక వికేంద్రీకరణ	4. 1726

1) ఎ-2, బి-1, సి-4, డి-3